# సాక్షి 24|7

తూర్పుగోదావరి

శుక్రవారం 23-2-2018

Fri, 23 February 2018
epaper.sakshi.com//c/26499682


# పరీక్షల విభాగంలో పారదర్శకత

**జేఎన్‌టీయూకే వీసీ కుమార్**



**విలేకరుల సమావేశంలో పాల్గొన్న వీసీ కుమార్, తదితరులు**

**బాలాజీచెరువు (కాకినాడసిటీ):** జేఎన్‌టీయూకే పరీక్షల విభాగంలో పూర్తిగా పారదర్శకత పాటిస్తున్నామని వీసీ వీఎస్ఎస్‌కుమార్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకే సమావేశపు మందిరంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధ్యాపకుల కొరతను అధిగమించడానికి మ్యాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులుప్రవేశపెట్టామని, అనుబంధ కళాశాలల్లో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించేందుకు ఈ విధానం రూపొందించామని, మహిళలకు మినహాయింపు కల్పించామన్నారు. వర్సిటీ డీఏపీ సత్యనారాయణ రూపొందించిన యాప్ ద్వారా ఎనిమిది జిల్లాల అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలల పూర్తిడేటా రూపొందించారని, తెలుగు రాష్ట్రాల్లో ఇలా ఏ వర్సిటీ చేయలేదన్నారు. కొత్తగా అగ్రికల్చర్ ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ ఇంజనీరింగ్ కోర్సు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. పీహెచ్ కోర్సు మూల్యాంకనంలో పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమావేశంలో రెక్టార్ పూర్ణానందం, రిజిస్ట్రార్ సుబ్బారావు, డీఏపీ సత్యనారాయణ, ఆర్‌అండ్ డీ డైరెక్టర్ సీహెచ్‌సాయిబాబు పాల్గొన్నారు.